క్లుప్తంగా

దుమ్ముతో అవస్థలు



భారీ వాహనం వెళ్తుండటంతో దుమ్ములేస్తున్న దృశ్యం

గడివేముల: మండల కేంద్రంలో భారీ వాహనాల రాకపోకల సమయంలో ఏర్పడే దుమ్ముతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ వాహనాలు గడివేములలో వెళ్తునప్పుడల్లా పెద్ద ఎత్తున దుమ్ములేస్తోంది. ఫ్యాక్టరీ భారీ వాహనాలు వారికి కేటాయించిన రహదారిలో వెళ్లాలని ప్రజలు సూచిస్తున్నా పెడచెవిన పెడుతుండటంతో ఈ దుస్థితి దాపురించింది. దుమ్ము తీవ్రతతో వృద్ధులు, శ్వాసకోశ సమస్యలున్న వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు స్పందించి భారీ వాహనాలు గ్రామంలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఆర్టీసీ బస్సును ఢీకొని లారీ బోల్తా

- తప్పిన పెను ప్రమాదం

ఓర్వకల్లు: మండలంలోని నన్నూరు సమీపంలో శనివారం ఉదయం ముదు వెళ్తున్న ఆర్టీసీ బస్సును వెనుక నుంచి ఓ లారీ ఢీకొంది. ఆ తర్వాత అదుపు కాక బోల్తా పడింది. ఈ ఘటనలో పెద్ద ప్రమాదం తప్పింది. వివరాలు.. కర్నూలు నుంచి ఉయ్యాలవాడకు కర్నూలు–1 డిపో ఆర్టీసీ బస్సు ప్రయాణికులతో బయలుదేరింది. మార్గమధ్యలో నన్నూరు సమీపంలో జాతీయ రహదారిపై నుంచి మలుపు తిరుగుతుండగా.. కర్నూలు నుంచి నంద్యాల వైపు వెళ్తున్న లారీ వేగంగా వచ్చి బస్సు వెనుక భాగాన బలంగా ఢీకొని బోల్తాపడింది. ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు మూగదెబ్బలు తగలగా, బస్సులోని ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. గాయపడిన లారీ డ్రైవర్‌ను 108 అంబులెన్స్‌లో కర్నూలు ఆసుపత్రికి తరలించారు.

కరపత్రాల పంపిణీ



కరపత్రాలు పంచుతున్న సీపీఎం నాయకులు

సి.బెళగల్: కేంద్ర ప్రభుత్వం నిరంకుశ, మతతత్వ పాలనను సాగిస్తుందని, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు అడ్డుకోవాలని సీపీఎం జిల్లా నాయకులు మోహన్ అన్నారు. శనివారం ఆయన మండల నాయకులతో కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు అక్బర్‌బాషా, రంగన్న, సాంతన్న, హమాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

గూడూరు: వివిధ కేసుల్లో పట్టుపడిన 8 వాహనాలను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం వేలం వేస్తామని ఎస్‌ఐ నరేంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు వేలం పాటలో పాల్గొనవచ్చన్నారు.

- సి.బెళగల్: వివిధ నేరాల్లో పట్టుబడి 14 వాహనాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం వేలం వేయనున్నట్లు ఎస్‌ఐ పీరయ్య తెలిపారు.

విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం

సి.బెళగల్: మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు శనివారం సమావేశాలు నిర్వహించారు. పోలకల్ జెడ్పీ హైస్కూల్లో హెచ్‌ఎం కిష్టన్న, క్రిష్ణదొడ్డి, పోలకల్ మెయిన్, ఇనగండ్ల డీఎస్సీ స్కూళ్లలో హెచ్‌ఎంలు మంగళగౌరి, తిమ్మన్న, హుసేన్, పలుకుదొడ్డిలో ఉపాధ్యాయుడు రాము, బ్యాతోలిలో టీచర్లు సోమశేఖర్, వెంకటస్వామి, గొల్లలదొడ్డిలో ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి, విద్యా నివేదికలను తెలియజేసి, విద్యార్థులకు మార్కుల జాబితాలను పంపిణీ చేశారు.

తొమ్మిది మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

కర్నూలు: స్థానిక నాలుగవ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో పేకాట రాయుళ్లపై పోలీసులు దాడిచేసి 9 మందిని అరెస్టు చేశారు. శనివారం సాయంత్రం క్రిష్ణానగర్ ఐటీసీ జంక్షన్ పక్కన ఆరు బయట పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్‌ఐ మోహన్‌కిషోర్‌రెడ్డి తన సిబ్బందితో దాడిచేసి పేకాటరాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.8,010 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పూజలకు వేళాయే..

బ్రహ్మోత్సవాలకు చెన్నకేశవుడు సిద్ధం
- 5న స్వాముల వారి రథోత్సవం
- ఏర్పాట్లలో ఆలయ అధికారులు



బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన చెన్నకేశవుని ఆలయం

ఓర్వకల్లు: మండల కేంద్రంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సహిత చెన్నకేశవస్వామి పూజలందుకునేందుకు సిద్ధమవుతున్నాడు. మే 2 నుంచి 6వ తేదీ వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఆలయ అధికారులు, పాలక మండలి సభ్యులు ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా 2న రాత్రి గణపతి పూజ, స్వస్తి వాచనం, అంకురారోహణం, మృత్సంగ్రహణం, పంచపాలకారాధన, ధ్వజారోహణం, పటాధివాసం, భేరి మృదంగ నాధం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. అదే రోజు తెల్లవారు జామున స్వాముల వారి కల్యాణం ఉంటుంది. 3న ఉదయం, సాయంత్రం పూజలు నిర్వహించి, దేవయాగం, బహరణం పూర్తి చేస్తారు. ఉదయం 6 గంటలకు శేషవాహనం, సాయంత్రం హనుమద్వాహనాలపై స్వామి, అమ్మ వార్ల ఉత్సవ మూర్తులను ఊరేగిస్తారు. 4 వ తేదీన ప్రాతఃకాల అర్చనలు, హోమం, బలిహరణం తర్వాత సాయంత్రం ఉత్సవ మూర్తులు ప్రభోత్సవం, గరుడోత్సవంపై విహరిస్తారు. 5 వ తేదీన ఉదయం, సాయంత్రం సాధారణ పూజలు చేసి, సాయంత్రం పూజా దీక్ష హోమం, బలిహరణం, రథాంగహోమం తర్వాత సాయంత్రం 5 గంటలకు స్వాముల వారి రథోత్సవాన్ని కనులపండుగా నిర్వహిస్తారు. 6 వ తేదీన ఉదయం 8 గంటలకు వసంతోత్సవం, సాయంత్రం 6 గంటలకు అవరోనం, పారువేటతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ ఈఓ మద్దిలేటి వెల్లడించారు.

వినోద కార్యక్రమాలు

బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల కాలక్షేపం నిమిత్తం 3 వ తేదీన రాత్రి 9 గంటలకు కర్నూలుకు చెందిన లాస్య కూచిపూడి కళాక్షేత్రం శిష్య బృందంచే చిన్నారులు కూచిపూడి నృత్యం ప్రదర్శించనున్నట్లు ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ వాసుదేవరెడ్డి తెలిపారు. 4న మధ్యాహ్నం 3 గంటలకు చెక్కభజన, రాత్రి ప్రజాపిత బ్రహ్మకుమారీ విశ్వవిద్యాలయం వారిచే కైలాస పర్వత రాధాకృష్ణులు, సీతారాముల చైతన్య దేవీ, దేవత మూర్తుల అలంకరణతో సాంస్కృతికి కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం నంది, రాష్ట్రపతి అవార్డు గ్రహిత కుమారి లక్షితాశ్రీచే కూచిపూడి నృత్య ప్రదర్శన వుంటుందని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. 5న రాత్రి 9 గంటలకు జబ్బర్దస్త్ మ్యూజికల్ ఆర్కెస్ట్రా వారిచే సినీ సంగీత విభావరి ప్రదర్శన ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

4న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

స్వాముల వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని 4వ తేదీ ఉదయం 8 గంటలకు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన తొలి నాలుగు జట్లకు వరుసగా రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు, రూ.5 వేల చొప్పున నగదు బహుమతులను ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. 9985600842, 9493114115 నంబర్లను సంప్రదించి రూ.300ల ప్రవేశ రుసుం చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

6న రాష్ట్ర స్థాయి ఎద్దులు బండలాగుడు పోటీలు

చెన్నకేశవస్వామి ఉత్సవాల సందర్భంగా గ్రామంలో 6న రాష్ట్రస్థాయి ఎద్దులు బండ లాగుడు పోటీలను నిర్వహించనున్నట్లు సింగిల్ విండో చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. గ్రామ రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగే పోటీలలో తొలి ఆరు స్థానాల్లో నిలిచిన ఎద్దుల యజమానులకు వరుసగా రూ.40 వేల, రూ.30 వేలు, రూ.25 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.5 వేల చొప్పున నగదు బహుమతులను ప్రదానం చేస్తారని తెలిపారు. 7396065245, 9441658106 నంబర్లను సంప్రదించి ఒక్కరోజు ముందుగా రూ.500 ప్రవేశ రుసుం చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

ట్యాబ్‌లకు టెంపర్ గ్లాసుల వితరణ

గడివేముల: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లకు మండల కేంద్రానికి చెందిన ఇంతియాజ్ టెంపర్ గ్లాసులు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దస్తగిరమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

‘సుంకేసుల’కు 370 క్యూసెక్కుల ఇన్ ఫ్లో

గూడూరు: సుంకేసుల రిజర్వాయర్‌కు శనివారం 370 క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉన్నట్లు డ్యాం అధికారులు తెలిపారు. డ్యాంలో 0.751 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కేసీ కాల్వకు నీటి విడుదల నిలిపేశారు.

నేడు శ్రీశ్రీ జయంతి

కర్నూలు కల్చరల్: తెలుగు కళం సాహితీ సమితి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు శ్రీశ్రీ జయంతిని నిర్వహించనున్నట్లు సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కవి రాజ డాక్టర్ చిన్నావుల వెంకట రాజారెడ్డి శనివారం తెలిపారు. శ్రీశ్రీ జయంతి కార్యక్రమం తర్వాత మధుర కవి ఎలమర్తి రమణయ్య, డాక్టర్ బీవీ స్వరూప్ సిన్హా, సవప్పగారి ఈరన్న, గుండంపాటి విజయసారథి, ఎం.నాగముని, బోయ శేఖర్, సత్యప్రసాద్, నరేంద్ర దీపక్, ప్రతాప్‌రెడ్డి, కర్నాటి చంద్రమౌళిని, కల్యాణదుర్గం స్వర్ణలత, పసుపులేటి నీలిమలచే కవి సమ్మేళనం ఉంటుందని, సాహితీ ప్రియులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

అడిగిన వారందరికీ పనులు

- డ్వామా పీడీ అమర్నాథ్‌రెడ్డి



సల్కాపురంలో ఉపాధి పనులు పరిశీలిస్తున్న డ్వామా పీడీ అమర్నాథ్‌రెడ్డి

కల్లూరు: అడిగిన వారందరికీ పనులు కల్పిస్తామని డ్వామా పీడీ అమర్నాథ్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన కల్లూరు మండలం సల్కాపురం సమీపంలో జరుగుతున్న చెక్‌డ్యామ్ పూడిక తీత, ఎ.గోకులపాడు సమీపంలోని అప్రోచ్ రోడ్డు పనులను పరిశీలించారు. నిర్దేశించిన కొలత ప్రకారం పని చేసి పూర్తి వేతనం రూ.272 పొందాలని కూలీలకు సూచించారు. ఆయన వెంట సీఎల్‌ఆర్‌సీ కోర్స్ డైరెక్టర్ ఎర్రమల, ఏపీఓ మద్దేశ్వరమ్మ ఉన్నారు.

సచివాలయం తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్‌డీఓ బాలక్రిష్ణారెడ్డి

కోడుమూరు రూరల్: సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాల్సిన బాధ్యత గ్రామ సచివాలయ సిబ్బందిపై ఉందని కర్నూలు డివిజనల్ అభివృద్ధి అధికారి బాలక్రిష్ణారెడ్డి సూచించారు. శనివారం డీఎల్‌డీఓ బాలక్రిష్ణారెడ్డి కోడుమూరు ఎంపీడీఓ చంద్రశేఖర్‌తో కలిసి మండలంలోని గోరంట్ల గ్రామంలో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. అనంతరం సచివాలయాలను తనిఖీ చేసి రికార్డులను, సిబ్బంది హాజరు, మూమెంట్ రిజిష్టర్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలిచ్చారు. సంక్షేమ పథకాల అమలు తీరును తెలుసుకునేందుకు ఔట్ రీచ్ సర్వేను పూర్తి చేయాలన్నారు. ప్రతి రోజు గ్రామ సచివాలయాల్లో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పరిష్కారానికి నోచుకోని సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని డీఎల్‌డీఓ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.

‘జగనన్నే మా భవిష్యత్’ గ్రాండ్ సక్సెస్

- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



మాట్లాడుతున్న కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

కర్నూలు(న్యూటౌన్): జగనన్నే మా భవిష్యత్తు–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నియోజకవర్గంలో గ్రాండ్ సక్సెస్ అయిందని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ అన్నారు. శనివారం స్టాంటన్‌పురంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో ఏ ఇంటికి వెళ్లి పలకరించినా ప్రభుత్వ పథకాలు అందాయని సంతోషం వ్యక్తం చేస్తూ సాదరంగా ఆహ్వానిస్తున్నారన్నారు. టీడీపీకి చెందిన మహిళలు సైతం తన నుదుట బొట్టు పెట్టి, హారతిచ్చి మర్యాదపూర్వకంగా ఆహ్వానం పలుకుతున్నారన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా పాలన సాగిస్తున్న జగనన్నే తమ భవిష్యత్, అని 2024లోనూ ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటామని అంటూ ముక్తకంఠంతో చెబుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.45 కోట్ల కుటుంబాలు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్నాయని, అందులో 82960 82960 నంబర్‌కు 1.10 కోటి మిస్డ్ కాల్స్ వచ్చాయని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్న ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, జేసీఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

లోకేశ్ క్షమాపణ చెప్పాలి

యువగళం యాత్రలో దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన లోకేశ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ డిమాండ్ చేశారు. లేదంటే కోడుమూరు నియోజకవర్గంలో పాదయాత్రను అడ్డుకుని నిరసన వ్యక్తం చేస్తామన్నారు. అడ్డొస్తే తొక్కుకుంటూ పోతామని వీధి రౌడీల్లా టీడీపీ నేతలు వ్యవహరిస్తున్నారని, ప్రజలన్నీ గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారన్నారు. ప్రజాసంకల్ప యాత్రలో ఇచ్చిన హామీల్లో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గోరంట్ల – కొత్తకోట బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. కోడుమూరు పట్టణంలో రూ.30 కోట్లు, గూడూరు నగర పంచాయతీలో రూ.55 కోట్లతో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నామన్నారు. రూ.100 కోట్లతో నియోజకవర్గంలో ప్రధాన రహదారుల నిర్మాణం పూర్తి చేశామని, మరికొన్ని టెండర్ల దశలో ఉన్నాయన్నారు. ఇంత అభివృద్ధి చేసిన వైఎస్సార్‌సీపీని కాదని టీడీపీకి ఓటేసే పరిస్థితి లేదని కచ్చితంగా మళ్లీ వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో వైస్ ఎంపీపీ2 నెహెమ్యా, కార్పొరేటర్ సాంబ, జడ్పీటీసీ గిరిజోన్, సచివాలయ కన్వీనర్లు వెంకటేశ్వర్‌రెడ్డి, తులసిరెడ్డి, ముజమ్మిల్, బలరాముడు, ఏకాంబర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, లాయర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

భూకబ్జాలు టీడీపీ నాయకులకే చెల్లు

- తనపై ఆరోపణలు చేస్తే సహించేది లేదు
- ఏ విచారణకైనా సిద్ధం
- పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



పాణ్యంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని


పాణ్యం: భూకబ్జాలు టీడీపీ నాయకులకే చెల్లు అని, తనపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనపై వస్తున్న కబ్జా ఆరోపణపై ఏ విచారణకైనా సిద్ధమన్నారు. గత ప్రభుత్వం చేసిన పాపాలను ఎక్కడ ఎత్తి చూపుతానో అనే భయంతో ముందుగానే తనపై ఆరోపణలు చేస్తున్నారన్నారన్నారు. శకునాల, బ్రహ్మణపల్లె, గని, ఒండుట్ల, పైబోగుల, ఎయిర్‌పోటర్ట్, ఇతర పరిశ్రమలకు భూములను కేటాయించే సమయంలో అసైన్‌మెంట్ కమిటీ సూచనలు పాటించకుండా అప్పటి నాయకులు అడ్డంగా దోచుకున్నారన్నారు. వారికి అప్పటిక కలెక్టర్ విజయ్‌మోహన్ అప్పనంగా భూములు కట్టబెట్టారని ఆరోపించారు. నీరు–చెట్టు పేరుతో ప్రజాధనాన్ని లూటి చేశారన్నారు. గ్రామ స్థాయిలో జన్మభూమి కమిటీ నుంచి చంద్రబాబు వరకు ప్రజాధనం కొల్లగొట్టారన్నారు. ఇంతటి ఘోరాలు చేసిన నాయకులు తనపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాయితీలు ఇస్తూ పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామన్నారు. పరిశ్రమల్లోనూ స్థానికులకే ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. పరిశ్రమలకు భూములిచ్చిన ఏఒక్కరైతుకు కూడా అన్యాయం జరగకుండా పరిహారం అందిస్తున్నామన్నారు. ఓర్వకల్లును పరిశ్రమల హబ్‌గా తీర్చిదిద్దేందుకు కొత్త పరిశ్రమలను ఆహ్వానించడంతో పాటు ఐదు మండలాలకు తాగు, సాగు నీటిని అందించే మల్లికార్జున రిజర్వాయర్ ఏర్పాటుకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. ప్రస్తుతం డీపీఆర్‌కు టెండర్లు పిలిచామని, జలాశయం పూర్తయితే నియోజకవర్గం సస్యశ్యామలమవుతుందని చెప్పారు.

మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి..

కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఎమ్మెల్యే కాటసారి రాంభూపాల్‌రెడ్డి అన్నారు. గడప గడపకు–మన ప్రభుత్వం, జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాల్లో భాగంగా ఏ ఇంటికి వెళ్లినా బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రాష్ట్రవ్యాపంగా 1.45 కోట్ల కుటంబాలను కలిశామని, ఎవరిని పలకరించినా పాలనపై సంతోషంగా ఉన్నామనే చెబుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉసేన్‌బీ, గడివేముల జెట్పీటీసీ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా వైఎస్సార్‌టీయూసీ అధ్యక్షులు చాంద్‌బాషా, కో–ఆప్షన్ సభ్యులు జాకీర్‌ఉసేన్, సర్పంచ్ మేకల పల్లవి, ఉప సర్పంచ్ పాలం చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై స్పందించండి

- మండల సర్వసభ్య సమావేశం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

పాణ్యం: ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి జవాబుదారీతనంతో పనిచేయాలని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఉసేన్‌బీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ముందుగా అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. అనంతరం పలువురు ప్రజా ప్రతినిధులు సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటికే సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, పొలాల రస్తాలు, వంతెలను నిర్మిస్తున్నామన్నారు. బలపనూరు–రసూళ్లపేట గ్రామాల మధ్య కానుగల వాగుపై బ్రిడ్జి నిర్మించేందుకు నిధులను కేటాయిస్తున్నట్లు చెప్పారు. పాణ్యం బస్టాండ్ రోడ్డుకిరువైపులా డ్రైనేజీని అభివృద్ధి చేస్తామన్నారు. మండలంలో మరో సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వచే ఖరీఫ్ నాటికి పంట కాల్వను సిద్ధం చేయాలని, ఉపాధి కూలీల సంఖ్య పెంచాలని, నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. సమావేశంలో వైస్ ఎంపీపీలు వెంకటేశ్వర్లు, పార్వతమ్మ, తహసీల్దార్ మల్లికార్జునరెడ్డి, కో– ఆప్షన్ సభ్యులు జాకీర్‌ఉసేన్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ

మండల పరిధిలోని గడ్డం పేట ముస్లింల కోసం కమ్యూనిటిహాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి శనివారం భూమి పూజ చేశారు. ఎన్నికల హామీ నిలబెట్టుకునేందుకు రూ.5 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తున్నామని కాటసాని తెలిపారు.

- పాణ్యం ఉప సర్పంచ్ పాలం చంద్రశేఖర్‌రెడ్డి ఆర్థిక సాయంతో పలువురు జంటలకు పెళ్లి సామగ్రిని ఎమ్మెల్యే రాంభూపాల్‌రెడ్డి అందజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని సూచిస్తూ పాలం చంద్రశేఖర్‌రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు.

వైద్యం అందించాలి



ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

ఓర్వకల్లు: గ్రామీన పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి సూచించారు. శనివారం మండలంలోని నన్నూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హెల్త్ కేర్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక విద్య, వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్య కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ తిప్పన్న, జెడ్పీటీసీ సభ్యులు రంగనాథ్‌గౌడు, సర్పంచు బ్రహ్మయ్య, మాజీ సర్పంచు చెన్నారెడ్డి పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి



గోరంట్లలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న హౌసింగ్ పీడీ వెంకటరమణ

కోడుమూరు రూరల్: జగనన్న గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు మంజూరైన లబ్ధిదారులంతా సకాలంలో నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని హౌసింగ్ పీడీ వెంకటరమణ సూచించారు. శనివారం మండల పరిధిలోని గోరంట్ల హౌసింగ్ లేఅవుట్‌ను ఎంపీడీఓ చంద్రశేఖర్‌తో కలిసి పరిశీలించారు. పీడీ మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు అవసరమైన మంచినీరు, కరెంట్, సీసీ రోడ్లు వంటి మౌలిక సదుపాయలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. అలాగే నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారులకు సకాలంలో బిల్లులను మంజూరు చేయడంతో పాటు, ఇసుక, ఐరన్, సిమెంట్ వంటి వాటిని అందజేస్తోందన్నారు. ఏఈఫారుక్‌హుసేన్, సిబ్బంది ఉన్నారు.

జగనన్న కాలనీల పరిశీలన



లబ్ధిదారులతో మాట్లాడుతున్న అధికారులు

గూడూరు రూరల్: మండల పరిధిలోని కే.నాగలాపురం జగనన్న కాలనీలో గృహనిర్మాణలను శనివారం ఎంపీడీఓ మాధవీలత, తహసీల్దార్ ఆంజనేయులు, హౌసింగ్ ఏఈ జమ్మన్న పరిశీలించారు. గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని, నిర్మాణాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకునివచ్చి పరిష్కరించుకోవాలని అధికారులు లబ్ధిదారులకు సూచించారు. కాలనీలో 83 మంది లబ్ధిదారులకు గృహాలు కాగా 12 పూర్తయ్యాయని, 5 రూఫ్ లెవెల్, 2 ఆర్చి లెవెల్, మిగిలిన నిర్మాణాలు బేస్‌మెంటు స్థాయిలో ఉన్నాయని, మే చివరిలోపు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామని హౌసింగ్ ఏఈ జమ్మన్న తెలిపారు.

సి.బెళగల్: మండల పరిధిలోని బురాన్‌దొడ్డి గ్రామంలో జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలను తహసీల్దార్ శివశంకర్‌నాయక్, ఎంపీడీఓ రాముడు, మండల హౌసింగ్ ఏఈ సుమంత్ పరిశీలించారు. 45 ఇళ్లు మంజూరు కాగా 14 పూర్తయ్యాయని హౌసింగ్ ఏఈ తెలిపారు. ఆర్‌సీ స్థాయిలో మూడు, ఆర్‌ఎల్ స్థాయిలో నాలుగు, బేస్‌మట్టం స్థాయిలో 12, ప్రారంభ దశలో 12 ఇళ్లు ఉన్నాయన్నారు.

కేవీఆర్‌లో శ్రీశ్రీ జయంతి వేడుకలు

కర్నూలు సిటీ: కేవీఆర్ మహిళా డిగ్రీ కాలేజీలో తెలుగు అధ్యయన శాఖ, శాంతి తెలుగు సాహితీ సంస్థ ఆధ్వర్యంలో శనివారం శ్రీశ్రీ జయంతిని నిర్వహించారు. ప్రి న్సిపాల్ డా.ఇందిరాశాంతి, రచయిత యలమర్తి రమణయ్య, తెలుగు సాహితీ సంస్థ అధ్యక్షులు మూర్తి, తెలుగు అధ్యాపకులు డా.పార్వతి తదితరులు శ్రీశ్రీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లర్పించారు.